
రిమ్స్ డైరెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న కార్యవర్గ సభ్యులు

రిమ్స్ డైరెక్టర్‌ను కలిసిన కార్యవర్గ సభ్యులు

ఎదులాపురం,జనవరి 4: ప్రజారోగ్య వైద్య ఉద్యోగుల సంఘం(3194) కార్యవర్గాన్ని ఇటీవల ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా గురువారం రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్‌కు ఆయన చాంబర్‌లో కమిటీ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిశారు. నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా అధ్యక్షుడు డీ సత్యనారాయణ, కార్యదర్శి సంతోష్ కుమార్, సలహాదారుడు బాబులాల్ రాథోడ్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు రవీందర్, కోశాధికారి ఆడే సురేశ్, కార్యవర్గ సభ్యులు ఉన్నారు.

11న రౌండ్ టేబుల్ సమావేశం

ఆదిలాబాద్ రూరల్, జనవరి 4: ఆదిలాబాద్ నుంచి ఆర్మూర్ రైల్వేలైన్ పూర్తి చేయడాకి బడ్జెట్ ప్రవేశపెట్టాలని ఆదిలాబాద్– ఆర్మూర్ రైల్వే సాధన కమిటీ జిల్లా కన్వీనర్ నారాయణ అన్నారు. జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన గురువారం మాట్లాడారు. ఈనెల 11వ తేదీన సెంట్రల్ గార్డెన్‌లో సాధన సమితి ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆదిలాబాద్ జిల్లాకు ఐఐఐటీ, నవోదయ విద్యాలయం కేటాయించాలన్నారు. సమావేశంలో జిల్లా కో ఆర్డినేటర్ నిమ్మల నరేందర్, గొడం గణేశ్, మహేందర్, షేక్ ముబారక్, శ్రీనివాస్, రాజు పాల్గొన్నారు.

7న గోండుగూడలో సమావేశం

నార్నూర్, జనవరి 4: నార్నూర్ మండలంలోని గుండాల గోండుగూడలో ఈ నెల 7వ తేదీన ఎనిమిది గోత్రాల ఆదివాసులతో సమావేశాన్ని నిర్వహించనున్నట్లు జంగుబాయి దేవస్థానం చైర్మన్ కొడప జాకు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పుష్యమాసాన్ని పురస్కరించుకొని జంగుబాయి దేవస్థానంలో దీపారాధన కార్యక్రమాన్ని ఆదివాసీల సంప్రదాయం ప్రకారం నిర్వహిస్తారని, ఈ విషయంలో ఎమినిది గోత్రాల ఆదివాసులు సమావేశమై చర్చించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశానికి ఉమ్మడి జిల్లాలోని ఎమినిది గోత్రాలకు చెందిన ఆదివాసులు పాల్గొనాలని ఆయన కోరారు.

..సర్వసభ్య సమావేశం

ఇచ్చోడ, జనవరి 4: మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఈనెల 7న సాధారణ సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో రాంప్రసాద్ తెలిపారు. ఈ సమావేశానికి మండల ప్రజాప్రతినిధులు, అధికారులు మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరానికి ఉదయం 11 గంటలకు హాజరవ్వాలని కోరారు.

రేపు బేల, జైనథ్ మండలాల కమిటీల నియామకం

ఎదులాపురం,జనవరి4: సమాజ ఐక్యత ,అభివృద్ధిలో భాగంగా శనివారం బేల, జైనథ్ మండలాల ఆదివాసీ పర్ధాన్ సమాజ్ కమిటీలను నియమించినట్లు ఆ సమాజ్ జిల్లా అడహక్ కమిటీ సభ్యులు పూసం ఆనంద్‌రావు, నైతం శుక్లాల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 గంటలకు బేల, మధ్యాహ్నం 2 గంటలకు జైనథ్ మండల కేంద్రాల్లో సమావేశాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మండలాలకు చెందిన ఆదివాసీ పర్ధాన్ సమాజ్ పెద్దలు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, యువకులు,మహిళలు సమావేశాల్లో భాగస్వాములు కావాలని కోరారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★త్రివేణి హాంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 18K. Ph: 9640400073/9160900024.
NT-319403-All
CHANGE OF NAME
★I, MOHAMMAD MISBHAUDDIN, S/O. MOHAMMAD KHAJA AZEEMUDDIN. (Old name) R/o. H.No. 1-91. Sub-station road, Rebbena. Komurambheem Asifabad District., I have Changed my name as MD MISBAUDDIN S/O AZEEMUDDIN KHAJA (New Name).
NTK-317325
CHANGE OF NAME
★I, CHENNA SRINIVAS RAO, S/O. CHENNA MONDAIAH. (Old name) R/o. H.No. 1-304/1, Hanuman Basthi, Rebbena. Komurambheem Asifabad District., I have Changed my name as CHENNA SRINIVAS S/O MONDAIAH (New Name).
NTK-317327
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677

యాత్రపై అవగాహన

ఇంద్రవెల్లి, జనవరి 4: వికసిత్ భారత్ సంకల్ప బస్సు యాత్రపై రైతులకు అవగాహన కల్పించామని ఏడీసీసీ బ్యాంకు మేనేజర్ మెస్రం కోసేరావ్, నాబార్డు ఎఫ్ఎల్‌సీ లోక రాంరెడ్డి అన్నారు. మండలంలోని పిట్ట బొంగురం గ్రామంలో సంకల్ప యాత్రపై గురువారం సదస్సు నిర్వహించారు. కేంద్రం అమలు చేస్తున్న పథకాలను వివరించి, సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సర్పంచ్ వెట్టి జాకేష్ గంగ, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఘన సన్మానం

బోథ్, జనవరి 4: సోనాలలో ప్రజాపాలన అభయ హస్తం గ్యారెంటీల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే వెల్ఫేర్ సొసైటీ ద్వారా గ్రామ కార్యదర్శి స్వామి, బిల్ కలెక్టర్ అజార్, పారిశుధ్య కార్మికులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ సొసైటీ చైర్మన్ గాజుల పోతన్న, ప్రధాన కార్యదర్శి రమేశ్ బత్తుల, ఉపాధ్యక్షులు తుమ్మ శ్రీధర్, కార్యదర్శి అమృతరావ్ పాటిల్, కసిరే పోతన్న, విజయ్ భాస్కర్ రెడ్డి, బాశెట్టి రమేశ్, చెట్లపెల్లి అనిల్, గౌరవాధ్యక్షులు అమ్రే సాయికృష్ణ పాల్గొన్నారు.

బోథ్‌కు అయోధ్య అక్షింతలు

బోథ్, జనవరి 4: ఈనెల 22న అయోధ్యలో ప్రారంభమయ్యే భవ్యశ్రీ రామ మందిరం అక్షింతలు, కరపత్రాలు గురువారం మండలానికి చేరుకున్నాయి. ఈ కరపత్రాలు జిల్లా భజరంగ్‌దళ్ సహాయ కార్యదర్శి పాలిక్ రమేశ్‌కు చేతుల మీదుగా ఆవిష్కరించారు. అనంతరం మండలంలోని వివిధ గ్రామాలకు అక్షింతలు, కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాలిక్ రమేశ్ మాట్లాడుతూ ఈనెల 6వ తేదీన విశ్వ హిందూ పరిషత్ ఆధ్వర్యంలో బోథ్‌లో పంపిణీ చేస్తామని తెలిపారు. రాము, నవీన్ రెడ్డి, వేముల కిష్టయ్య, మాసం అనిల్ కుమార్, నో ముల కుషాల్ రెడ్డి, తాటికొండ రాజేశ్వర్ పాల్గొన్నారు.

మట్కా నిర్వాహకుల అరెస్ట్

జైనథ్, జనవరి 4: స్థానిక పిప్పెర్వాడ టోల్ ప్లాజా వద్ద మహారాష్ట్రలోని బోరికి చెందిన అశోక్ సామ్రూట్, గోలు రాయ్‌తో పాటు 9 మంది మట్కా జూదరులను సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ డీ సాయినాథ్, జైనథ్ సీఐ కోల నరేశ్, అదుపులోకి తీసుకున్నారు. జూదరులు మడావి జంగు, మెట్‌పల్లి పరమేశ్వర్, షేక్ ఇమ్రాన్, రమేశ్, షేక్ సమీర్, అనిల్ కుమార్, వింప్ల రెడ్డి, ఉత్తమ్, కిరణ్‌ను పట్టుకున్నారు. వారి వద్ద రూ.30,470, 7 సెల్ ఫోన్లు, రెండు మోటార్ సైకిళ్లు, ఒక ఆటో సీజ్ చేశారు. జైనథ్ పీఎస్‌లో కేసు నమోదు చేయనున్నట్లు చెప్పారు.

సరికొత్తగా సర్కారు బడి

ఆదర్శంగా నిలుస్తున్న గుబిడిపల్లి పాఠశాల

- పచ్చదనంతో ఆకట్టుకుంటున్న ప్రాంగణం
- సోలార్‌తో బోర్ నీటి సౌకర్యం
- బాలబాలికలకు ప్రత్యేకంగా టాయిలెట్లు
- మైదానంలోనే కిచెన్ గార్డెన్

భీంపూర్ మండలంలోని గుబిడిపల్లి ఉన్నత పాఠశాల ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా మారింది. ఉపాధ్యాయుల కృషి, అధికారుల సహకారం, ప్రజాప్రతినిధుల అండదండలతో అన్ని సదుపాయాలు, వసతులను సమకూర్చుకున్నది. పచ్చని చెట్లతో ప్రకృతి ఒడిలో ప్రశాంత వాతావరణంలో ఆదర్శంగా నిలుస్తున్నది. పాఠశాలలో కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేయడం ద్వారా విద్యార్థులకు వంట ఇబ్బంది తీరింది.

గుబిడిపల్లి పాఠశాల

భీంపూర్, జనవరి 4: భీంపూర్ మండలం గుబిడిపల్లి పాఠశాల ఆదర్శంగా రూపుదిద్దుకున్నది. కేసీఆర్ సర్కారు హయాంలో మారుమూల గుబిడిపల్లిని కొత్త పంచాయతీగా చేశారు. దీనికి అనుబంధ గ్రామంగా చింతపల్లి ఉన్నది. ఇవి గిరిజన గ్రామాలు. కాగా, ఎస్సీ ఇతర వర్గాల జనాభా ఉన్నది. మొత్తంగా గ్రామ జనాభా 520. బీఆర్ఎస్ సర్కారు పల్లెప్రగతితో ఈ గ్రామాలు అభివృద్ధి చెందాయి. అందులో భాగంగానే అప్పటి విద్యా విధానాలతో బడి ప్రైవేటుకు దీటుగా నిలిచింది. ఇందుకు అక్కడి సర్పంచ్, ఎస్ఎంసీ, హెచ్ఎం, ఉపాధ్యాయుల అంకితభావం, సహకారం మూలమయ్యాయి.

గుబిడిపల్లి పాఠశాలలో బడితోట

బడితోట , పచ్చదనం ..

ఈ యూపీఎస్‌కు హెచ్ఎంగా ప్రభాకర్ వచ్చిన తర్వాత ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. నిరంతర ఎస్ఎంసీ సమావేశాలకు తలిదండ్రులు, సర్పంచ్ హాజరైనపుడు బడి అభివృద్ధికి హెచ్ఎం సూచనలు చేసే వారు. వాటి అమలుకు గ్రామం సహకరించేది. భీంపూర్‌కు 15 కిలోమీటర్ల దూరాన ఉన్న ఈ గ్రామం అడవి, గుట్టల చెంత ఉండడంతో పాఠశాలకు ప్రహారీ అవసరమని భావించారు. హెచ్ఎం ప్రభాకర్, ఉపాధ్యాయులు తిరుపతి, సప్తగిరి తలా కొంత నగదు విరాళంగా జమ చేశారు. సర్పంచ్, గ్రామస్తులు మరికొంత ఇవ్వగా బడి చుట్టూ చక్కని ప్రహారీ రూపొందించారు. బడి ఆవరణలో సోలార్‌తో బోర్ నీళ్లు వస్తాయి. బడి తోటలో కూరగాయలు, ఆకుకూరలు, పండ్ల మొక్కలకు ఈ నీరు ఇస్తుంటారు. తద్వారా మధ్యాహ్న భోజనానికి తాజా కూరగాయలు వాడుతుంటారు. అలాగే బాలబాలికలకు ప్రత్యేక టాయిలెట్లు నిర్మించారు. పిల్లలకు బెల్టులు, టైలు ఉపాధ్యాయులే అందించారు. జాతీయ దినోత్సవాలు, పండుగల సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

అందరి సహకారంతో బడి ప్రగతి

బడిలో గతంలో సరైన సౌకర్యాలు ఉండకపోయేది. ఇక గ్రామంలో అందరూ కలిసి సొంతింటిలా భావించి బడిలో క్రమంగా సౌకర్యాలు కల్పించారు. ప్రభుత్వ విద్యా విధానాలతో మా బడి సహా పలు పాఠశాలలు ప్రైవేటుకు దీటుగా మారాయి. అన్ని వసతులు సమకూరాయి. ఈ పాఠశాలలో ఏడో తరగతి తరువాత అందర్‌బంద్ ఆశ్రమ ఉన్నత పాఠశాల, ఆదిలాబాద్‌లోని సర్కారు ఉన్నత పాఠశాలలకు వెళ్తున్నారు. ఈ గ్రామంనుంచి ఎవరూ ప్రైవేటు పాఠశాలలో లేరు. ఇప్పుడయితే పిల్లలందరూఈ బడికే వస్తున్నారు. పాఠశాలలలో ప్రత్యేకంగా కిచెన్‌గార్డెన్ నిర్వహిస్తున్నాం.

-గంపల ప్రభాకర్, హెచ్ఎం

కేసీఆర్ సర్కారు వల్లే..

సమైక్య రాష్ట్రంలో అసలు మా గ్రామం అసలు ఉనికిలోనే లేనట్లుండేది. ఎప్పుడయితే తెలంగాణ ప్రభుత్వం అచ్చిందో అప్పటినుంచి ఒక్కటొక్కటి పనులయ్యాయి. మా గ్రామంల బడి అభివృద్ధికి హెచ్ఎం, ఉపాధ్యాయులు ఎంతో కష్టపడ్డారు. వారికి మేము తోడుగా నిలిచినం. గతంలో కేసీఆర్ సర్కారు బడులపై మంచి దృష్టి పెట్టింది. అన్ని సౌకర్యాలు కల్పించింది. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా సర్కారు బడులు మారాయి. మా ఊళ్లో ఉన్న బడిని అందరం కలిసి డెవలప్ చేసుకున్నం. ఇప్పుడు బడి ఎంతో బాగుంది. పచ్చదనంతో కళకళలాడుతున్నది. సిబ్బంది అంతా మంచిగా చదువు చెబుతున్నరు.

-నక్క లక్ష్మీబాయి, సర్పంచ్

కొనసాగుతున్న ప్రజాపాలన

ఇంద్రవెల్లిలో బారులుదీరిన దరఖాస్తుదారులు

తాంసి(తలమడుగు), జనవరి 4: మండలంలోని రుయ్యాడి, భరంపూర్, ఝరి, పూనగూడ గ్రామాల్లో ప్రజాపాలన కార్యక్రమంలో జడ్పీటీసీ గోక గణేశ్ రెడ్డి పాల్గొని దరఖాస్తులు స్వీకరించారు. ఎంపీపీ కల్యాణ లక్ష్మీ రాజేశ్వర్, తహసీల్దార్ రాజ్‌మోహన్, ఎంపీడీవో రమాకాంత్, డీటీ ప్రభాకర్, సర్పంచ్‌లు పోతారెడ్డి, పెందూర్ రఘు, ఎంపీటీసీలు రమేశ్ రెడ్డి, పెందూర్ మాధవ్, సొసైటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, సీవో మోతే శ్రీను, లోక ప్రవీణ్ రెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు అశోక్, దివాకర్, వెంకటేశ్, బాలాజీ, గాజుల సాంబశివ్, మోహన్ రెడ్డి, రాజు, జైతు పటేల్, రావుల నారాయణ, ప్రమోద్ ఉన్నారు.
భీంపూర్, జనవరి 4: భీంపూర్, గుంజాల, వడూర్ గ్రామాల్లో గురువారం ప్రజాపాలన సభల్లో దరఖాస్తులు స్వీకరించారు. ఎంపీడీవో శ్రీనివాస్, డీటీ హరీశ్, ఎంపీవో వినోద్, వైద్య సిబ్బంది జ్ఞానేశ్వర్, సూపర్‌వైజర్ గంగాధర్, సర్పంచులు ఆత్రం లలిత, హనుమద్దాసు, లింబాజీ, కార్యదర్శులు నితిన్, సాయినందన ,అంగన్‌వాడీ, ఆశ కార్యకర్తలు ఉన్నారు.
నార్నూర్, జనవరి 4: నార్నూర్‌లోని సుంగపూర్, బాబేఝరి, గాదిగూడలోని కుండి శేకుగూడ, కొలామా, కొత్తపల్లి(జీ) గ్రామాల్లో ప్రజాపాలన సదస్సులను గురువారం నిర్వహించారు. ఆయాశాఖల అధికారులు దరఖాస్తులు స్వీకరించారు. ఎంపీడీవోలు కావల రమేశ్, రామేశ్వర్ పాల్గొన్నారు.
బోథ్, జనవరి 4: మండలంలోని కుచులాపు, కౌఠ(కే), సోనాల గ్రామాల్లో గురువారం ప్రజాపాలన గ్రామ సభలు నిర్వహించి, దరఖాస్తులు స్వీకరించారు. తహసీల్దార్ సుభాష్ చందర్, ఎంపీడీవో సుశీల్ రెడ్డి, ఎంపీవో జీవన్ రెడ్డి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.
ఇంద్రవెల్లి, జనవరి 4: మండలంలోని ధనోరా(బీ), అంజీ, ఇంద్రవెల్లి(బీ) గ్రామపంచాయతీలో ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ గ్రామసభలు గురువారం నిర్వహించారు. మండలకేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ యార్డులో ఇంద్రవెల్లి గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో 21 కౌంటర్లు ఏర్పాటు చేసి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. గ్రామాల నుంచి వేలాది మంది ప్రజలు తరలిరావడంతో యార్డులో ఎటుచూసినా ప్రజలతో కూడిన రద్దీ కనిపించింది. తహసీల్దార్ ప్రవీణ్‌కుమార్, ఎంపీడీవో పుష్పలత, ఎంపీవో సంతోష్‌కుమార్, ఈవో సంజీవరావ్ తదితరులున్నారు.వ్యవసాయ మార్కెట్ కమిటీ యార్డులో దరఖాస్తుల స్వీకరణను ఉట్నూర్ డీఎస్పీ నాగేందర్‌గౌడ్ గురువారం పరిశీలించారు.
ఇచ్చోడ(సిరికొండ), జనవరి 4: సిరికొండ మండలంలోని రిమ్మ గ్రామంలో గురువారం ప్రజా పాలన కార్యక్రమం నిర్వహించారు. తహసీల్దార్ విజయ్ కుమార్, ఎంపీపీ పెందూర్ అమృత్‌రావ్ దరఖాస్తులు స్వీకరించారు. అలాగే ఇచ్చోడ మండలంలోని అడిగామలో కూడా ప్రజాపాలన కార్యక్రమం నిర్వహించారు. ఎంపీడీవో రాంప్రసాద్, తహసీల్దార్ తుకారం, ఎంపీవో రమేశ్ దరఖాస్తులు స్వీకరించారు.సర్పంచ్ పెందూర్ అనిల్ కుమార్, కార్యదర్శి అరుణ్‌కుమార్, ఎఫ్ఏఓ సిడాం శంకర్, సిడాం నాగోరావ్ పాల్గొన్నారు.
ఉట్నూర్ రూరల్, జనవరి 4: మండలంలోని నాగాపూర్ గ్రామంలో గురువారం ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. తహసీల్దార్ ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు. ఉమ్రి గ్రామంలో ఎంపీడీవో తిరుమల దరఖాస్తులు స్వీకరించారు. చింతకర్ర గ్రామంలో కూడా దరఖాస్తులు స్వీకరించారు. నాగాపూర్ ఉప సర్పంచ్ విజయ్ సాగర్, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు ఖయ్యూం, శ్రీరాములు, శివాజీ, తిత్రే గోవింద్, భామన్, సాథిలియా, భారత్, కృష్ణ, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.
జైనథ్, జనవరి 4: లక్ష్మీపూర్‌లో ప్రజాపాలన గ్రామ సభ నిర్వహించి, గురువారం ముఖ్యమంత్రి సందేశాన్ని వినిపించి ప్రారంభించారు. ఎంపీవో వెంకటరాజు, సర్పంచ్ దాసరి లక్ష్మీరాములు, ఎంపీటీసీ జయమాల మనోజ్, ఉప సర్పంచ్ స్వామి, పంచాయతీ కార్యదర్శి ముజీబ్, ఏపీఎం భగవాండ్లు, సీసీ శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఆత్మవిశ్వాసంతో ముందుగు సాగాలి

- ఆదిలాబాద్ అదనపు కలెక్టర్ శ్యామలాదేవి

కేక్ తినిపిస్తున్న అదనపు కలెక్టర్ శ్యామలాదేవి

ఎదులాపురం,జనవరి4: దివ్యాంగులు ఆత్మ విశ్వాసంతో ముందుకు సాగుతూ అన్ని రంగాల్లో రాణించాలని ఆదిలాబాద్ అదనపు కలెక్టర్(రెవెన్యూ) శ్యామలాదేవి సూచించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అంధుల లిపి సృష్టికర్త లూయిస్ బ్రెయిలీ జయంతిని అధికారికంగా నిర్వహించారు. ముందుగా లూయిస్ బ్రెయిలీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్‌కట్ చేసి జయంతి వేడుకలు నిర్వహించారు. లూయిస్ బ్రెయిలీ చేసిన సేవలను స్మరించుకున్నారు. అదనపు కలెక్టర్ శ్యామలా దేవి మాట్లాడుతూ అంధుల పాఠశాల అప్‌గ్రేడ్ విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి ప్రభుత్వానికి నివేదిక పంపుతామన్నారు. అనంతరం అంధులకు మెమొంటోలు అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. జిల్లా సంక్షేమాధికారి కే మిల్కా, డీసీపీవో రాజేంద్రప్రసాద్, మహిళా సాధికారత జిల్లా కో ఆర్డినేటర్ పవర్ యశోద, తదితరులున్నారు.

లూయిస్ బ్రెయిలీని ఆదర్శంగా తీసుకోవాలి

ఉట్నూర్, జనవరి 4: ప్రత్యేక అవసరాలు గల పిల్లలు లూయిస్ బ్రెయిలీని ఆదర్శంగా తీసుకోవాలని వికాసం పాఠశాల ప్రిన్సిపాల్ వికాస్ అన్నారు. గురువారం స్థానిక కుమ్రం భీం ప్రాంగణంలోని వికాసం పాఠశాలలో లూయిస్ బ్రెయిలీ జయంతిని ఘనంగా నిర్వహించారు. అనంతరం ఉపాధ్యాయులను సన్మానించారు. విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఉపాధ్యాయులు భూమేశ్, నరేశ్, సిబ్బంది ఉన్నారు.

అలా చేస్తే ఉన్నత లక్ష్యం నెరవేరినట్లే..

జైనథ్(బేల), జనవరి 4: స్పష్టమైన ఉచ్చారణ, చదవడం, దోషాలు లేకుండా రాయడం వచ్చినప్పుడే ఉన్నత లక్ష్యం నెరవేర్చినట్లు అవుతుందని డీఈవో ప్రణీత అన్నారు. బేల మండలంలోని సిర్సన్న ఉన్నత పాఠశాలలో గురువారం నిర్వహించిన తెలుగు కాంప్లెక్స్ సముదాయాన్ని పరిశీలించారు. తెలుగు భాషలో విద్యార్థులు పట్టు సాధిస్తే మిగతా సబ్జెక్టులను సులభంగా అర్థం చేసుకుంటారని తెలిపారు. బోధనలో తలెత్తుతున్న సమస్యలను చర్చించేందుకు సముదాయ సమావేశాలు దోహదం చేస్తాయని, వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. సమావేశంలో సెక్టోరియల్ అధికారులు నారాయణ, సుజాత్ ఖాన్, ప్రధానోపాధ్యాయులు మహాలక్ష్మి, డీఆర్పీ చరణ్‌దాస్, ఆర్పీ ఉదారి నారాయణ సీఆర్పీ వెంకన్న, బేల, జైనథ్ మండలాల బాషా ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

ఎదులాపురం, జనవరి 4: చట్టాలపై మహిళలు అవగాహన పెంపొందించుకోవాలని మహిళా సాధికారత జెండర్ స్పెషలిస్టు కృష్ణ వేణి సూచించారు. జిల్లా కేంద్రంలోని శ్రీరాంపూర్, మహాలక్ష్మీవాడలో జన శిక్షణ కేంద్రంలో శిక్షణ పొందుతున్న మహిళలకు గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ.. మహిళలకు ఎన్నో రక్షణ చట్టాలు ఉన్నాయని, వాటిపై ప్రతి ఒక్కరికీ అవగాహన అవసరమని చెప్పారు. ఆర్థికంగా ఎదుగుదల, పలు అంశాలపై సలహాలు,సూచనలు చేశారు. ఆర్థిక అక్షరాస్యత నిపుణుడు నిఖిల్, సిబ్బంది అరుణ ఉన్నారు.
ఆదిలాబాద్ రూరల్, జనవరి 4: మహిళా సాధికారత కేంద్రం, సఖీ కేంద్రం సంయుక్తంగా జిల్లాకేంద్రంలోని ఓ సూపర్ మార్కెట్‌లో మహిళలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళ సాధికారత కేంద్రం జిల్లా కోఆర్డినేటర్ యశోద, సఖి కేంద్రం నిర్వాహకురాలు సరస్వతి మాట్లాడుతూ పని ప్రదేశాల్లో మహిళలపై లైంగిక వేధింపుల (నివారణ, నిషేధం, సంస్కరణ) చట్టం 2013 పై అవగాహన కల్పించారు.

ప్రమాదాలను నివారించండి

ఎదులాపురం, జనవరి 4: ఆదిలాబాద్ పట్టణంలోని రాంనగర్‌కాలనీ ఆనుకొని వెళ్తున్న జాతీయ రహదారిపై మలుపులు సరిగ్గా వేయకపోవడంతో రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు గురువారం కాలనీవాసులు, బీజేపీ కార్యకర్త సతీశ్‌యాదవ్‌తో కలిసి మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేశారు. లాల మున్నా, నగేశ్, మెట్పెల్లి సతీశ్, అభిలాష్, శేఖర్, వెంకట్‌రెడ్డి, మురళి, రవి, తదితరులున్నారు.

వారంలోగా రోడ్డు పనులు

భీంపూర్, జనవరి 4: బోథ్ నియోజకవర్గంలో కరం జి(టి), గుబిడి రోడ్డు గ్రావెల్ పనులు వారంలోగా ప్రారంభిస్తామని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ తెలిపారు. ఎమ్మెల్యేగా గెలిచాక, తొలిసారి భీంపూర్‌కు వచ్చిన సందర్భంగా ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ రోడ్డుకు నిధులు గతంలోనే మంజూరయ్యాయని గుర్తుచేశారు. 50 కిలోమీటర్ల ఈ రోడ్డుకు తరువాత బీటీ వేసి తదనంతరం అంతర్రాష్ట్ర రోడ్డుకు అనుసంధానం చేస్తామని పేర్కొన్నారు. ఈ ఆర్‌అండ్‌బీ రోడ్డు నిర్మాణంతో కనీసంగా 40 గ్రామాల ప్రజలకు ప్రయోజనం చేకూరుతుందని ఆయన వివరించారు. జడ్పీటీసీలు రాజు,సుధాకర్, బీఆర్ఎస్ జిల్లా ప్రతినిధులు గడ్డం లస్మన్న, గోవర్ధన్, జీ నరేందర్,కల్చాప్‌యాదవ్ తదితరులున్నారు.

కార్యదర్శిని సస్పెండ్ చేయాలి

ఇచ్చోడ, జనవరి 4: ఇచ్చోడ వ్యవసాయ మార్కెట్ కార్యదర్శి రమేశ్‌ను సస్పెండ్ చేయాలని రాష్ట్ర రైతు సంఘం (ఏఐకేఎస్ అనుబంధ) ఆదిలాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిలుక దేవిదాస్ అన్నారు. మండల కేంద్రంలోని మార్కెట్ యార్డును గురువారం సందర్శించి మాట్లాడారు. మార్కెట్ పరిధిలో రైతులు, కూలీలను దళారులు దోచుకుంటున్నారని, మార్కెట్ కార్యదర్శికి విన్నవించినా పట్టించుకోవడం లేదన్నారు. మామూళ్లు తీసుకొని నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. రైతు నాయకులు గంగాధర్, దేవేందర్ ఉన్నారు.

డబ్బులు డిమాండ్ చేస్తున్నారు..

తనను రూ.లక్షా 70 వేలు ఇవ్వాలని చిలుక దేవిదాస్, గంగారాం డిమాండ్ చేస్తున్నారని వ్యవసాయ మార్కెట్ కార్యదర్శి రమేశ్ ఆరోపించారు. తాను విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నానని, అసత్య ప్రచారం చేస్తున్నారని అన్నారు. తనకు ఏదైనా హాని జరిగితే వీరే బాధ్యులని తెలిపారు.

నిర్వహణ లెక్కలు చూపించాలి

ఎదులాపురం,జనవరి 4: జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ చౌక్‌లో ఉన్న ఉర్దూ భవన్‌కు సం బంధించిన నిర్వహణ లెక్కలు చూపించాలని జావా స్వచ్ఛంద సంస్థ సభ్యులు డిమాండ్ చేశారు. గురువారం భవన్ ఎదుట రిలే నిరాహార దీక్ష చేపట్టారు. స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు పాయజ్ హైమద్ షామా మాట్లాడుతూ ఎన్నో ఏండ్లుగా ఉర్దూ భవన్ నిర్వహణ లెక్కలు ఎవ్వరికీ చెప్పడం లేదన్నారు. వెంటనే కొత్త కమిటీని నియమించాలని కోరారు. ఈ దీక్షలో నస్రీన్, సంగీత, షాహిన్ ఇమ్రాన్, తదితరులున్నారు.

పీఆర్టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ

జైనథ్, జనవరి 4: మండలకేంద్రంలోని జడ్పీఎస్ఎస్ పాఠశాలలో గురువారం పీఆర్టీ యూ మండల శాఖ ఆధ్వర్యంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కే రవీందర్ రెడ్డి పీఆర్టీయూ 2024వ సంవత్సర క్యాలెండర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో పీఆర్టీయూ టీఎస్ సంఘం ముందుంటామని, కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వంతో చర్చలు జరుపుతామని తెలిపారు కార్యక్రమంలో మండలాధ్యక్షుడు సీమర్ల నర్సయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్.చంద్రశేఖర్ రెడ్డి, కే వెంకట రమణ, ఎస్ సంజయ్ రెడ్డి, మండల